షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో గుంటూరు జిల్లాలోని మైనార్టీలను ఏకతాటి పైకి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జమీవుల్లా అన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన జమీవుల్లా సోమవారం ఎంటీఎంసీ పరిధిలోని ఉండ వల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. జమీవుల్లా మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి పనిచేసే పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ సెక్యులరిజం పార్టీ అన్నారు. జిల్లాలో మైనా ర్టీలు, అన్నివర్గాల ప్రజలు, కార్యకర్తలు, నాయకులను కలిసి కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ చైర్మన్ కుర్రా పున్నారావు, పఠాన్ మహమ్మద్ ఖాన్, యు.హరిబాబు, బొమ్మ రెడ్డి శివసాంబిరెడ్డి, కె.చంద్రశేఖర్, ఈమని శివనాగేశ్వరరావు, సీహెచ్ రాఘవులు, అమరా సుధాకర్ పాల్గొన్నారు. నూతనంగా నియమితులైన జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జమీవుల్లాను ఘనంగా సత్కరించారు.

సమస్యల పరిష్కార దిశగా గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమం

విశాలాంధ్ర-మంగళగిరి : గుడ్ మార్నింగ్ మంగళగిరి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరి స్తున్నారు. మంగళగిరి టౌన్ 9వ వార్డులో సోమవారం గుడ్ మార్నింగ్ మంగళ గిరి కార్యక్రమంలో గంజి చిరంజీవి గడపగడపకు వెళ్లి ప్రజల మద్దతు కోరారు. నిత్యం ప్రజలతో తిరుగుతూ వారి మధ్య జీవించే తమ నాయకుడు చిరంజీవిని రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అక్కడి ప్రజలు తెలుపుతున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేడు పొన్నూరు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల కార్యాలయంలో జరుగునని ఎంపీడీవో పి.రత్నజ్యోతి సోమవారం తెలిపారు. ఎంపీపీ భవ నం పద్మలీల ఆధ్వర్యంలో జరుగు సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో పాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, జడ్పీటీసీ సభ్యుడు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయి అధికారులు విధిగా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.10 లక్షల విరాళం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన పథకం నిర్వహణ నిమిత్తం భారీ విరాళం లభించింది. విజయవాడకు చెందిన కేతినేని గోపాలకృష్ణ, నాగనీలిమలు రూ.10 లక్షల విరాళాన్ని అందించారు. చెక్కును సోమవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనరు, ఈవో ఎ.రామకోటిరెడ్డికి అందజేశారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

విశాలాంధ్ర-తాడేపల్లి : త్వరలో జరగున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం తాడేపల్లి సీఐ మధుసూధనరావు పరిశీలించారు. సీఐ పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి ఉపాధ్యాయు లను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు జరిగేలా చూడటమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ప్రజలందరూ తమవంతు సహకారం అందించాలన్నారు.

ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగండి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులందరూ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎదగాలని గుంటూరులోని రీజనల్ ఆఫీస్ స్పైసెస్ బోర్డ్ డెప్యూటీ డైరెక్టర్ అనన్ దెబ్బర్మ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'మేరా యువభారత్ సుగంధ ఉద్యోగ్ మంథాన్'లో భాగంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీల సంయుక్త ఆధ్వర్యంలో 'బూట్ క్యాంప్ ఆన్ కల్టివేషన్, క్వాలిటీ మేనేజ్‌మెంట్ అండ్ ఎక్స్‌పోర్ట్ - ఎంపవరింగ్ యూత్ స్పైస్ ప్రెన్యూర్' అనే అంశంపై విద్యార్థులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజ రైన అనన్ దెబ్బర్మ మాట్లాడుతూ జిల్లాలో సాగవుతున్న మిర్చి, పసుపు పంటలను వివిధ దేశాలకు ఎగుమతి చేసి ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా ఎలా ఎదగవచ్చో విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీల గురించి తెలియజేసారు. బిజినెస్ ప్రారంభించాలనుకునే విద్యార్థులు అందుకు సంబంధించిన అనుమతులు ఎలా తీసుకోవాలో వెల్లడించారు. నాబార్డ్ జిల్లా డెవలప్‌మెంట్ మేనేజర్ జి.శరత్‌బాబు మాట్లాడుతూ ఎంటర్ ప్రెన్యూర్‌లుగా ఎదగాలనుకునే విద్యార్థులకు నాబార్డ్ ద్వారా చేయగలిగే ఆర్థిక సహాయాల గురించి వివరించారు. చిన్న చిన్న ఆలోచనలను ఆచరణలోనికి తీసుకువచ్చి డబ్బు ఎలా సంపాదించవచ్చో తెలియజేసారు. కార్యక్రమంలో గుంటూరులో లాం సైంటిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ జంగం కిరణ్ ప్రభ, ఐటీసీ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ శ్రీచైతన్య, యూనివర్సిటీ లోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

18వ వార్డును పరిశీలించిన చైర్‌పర్సన్

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలో సోమవారం తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక 18వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. వార్డులో ప్రజలతో కలిసి వార్డులోని పరిస్థితులను వాటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ముఖ్యంగా తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని, ఇతరులకు అసౌకర్యం కల్పించకూడదని చెప్పారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కలుగజేస్తున్నారని పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, బడిపిల్లలకు పోషకాహారపదార్థాలు ఇస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠశాలలకు క్రమం తప్పకుండా పంపాలని కోరారు. అంగన్వాడీలు, ఆషావర్కర్లకు కూడా ప్రభుత్వం అన్నిసౌకర్యాలు కలుగజేసిందని, ఆమేరకు వారుకూడా తమ విధులను సక్రమంగా నిర్వహించి సహకరించాలని చెప్పారు. పార్టీ నాయకులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ చంద్రరావు, సచివాలయ సిబ్బంది, గ్రీనరీ సిబ్బంది పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటి, ఏటి అగ్రహారం 5వ లైను, డోరు నెం.26-31-31/2రు కాపురస్తులు **(లేటు) రావి వెంకట సుబ్బారావు గారి కుమారుడు రావి లలిత్ కళ్యాణ్ (సెల్: 8247766702)** అను నేను నా పేరిటకు ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరు కాబడిన చౌడవరం గ్రామ **డి.నెం.51, 52లు, చ.గ. 133-33ల** స్థలమునకు చెందిన విక్రయ దస్తావేజు **నెం.13/2015ను** ఒక కవరులో పెట్టుకుని **ది.05-02-2024న** నా ఇంటి వద్ద నుండి గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు వద్ద గల ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా పోయినది. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **MOHAMMED ZAKEER HUSSAIN** (Old Name), S/o. (Late) MOHAMMAD ABDUL SUBHAN, R/o. Door No. 16-33-12, Nandivelugu Road, Old Guntur, Guntur, Guntur District - 522002, Andhra Pradesh, have changed my name to **MOHAMMAD ZAKEER HUSSAIN.** Hereafter my name is known as **MOHAMMAD ZAKEER HUSSAIN.**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : మంత్రి రజిని

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో వాంతులు, విరోచనాలు లక్షణాలతో అనారోగ్యానికి గురైన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి విడుదల రజని తెలిపారు. నగరంలో వాంతులు, విరోచనాలు లక్షణాలతో అస్వస్థత కేసులు నమోదవుతున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో మంత్రి రజని, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ నివాస్, ఏపీవీవీపీ కమిషనర్ వెంకటేశ్వర్లు, కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, కమిషనర్ కీర్తి చేకూరితో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలకు గల కారణాలపై ఒక స్పష్టత రావాలని చెప్పారు. నివేదికలు త్వరగా వచ్చేలా చూడాలన్నారు. మంచినీటి సమస్య అయి ఉండొచ్చని భావిస్తున్న నేపథ్యంలో ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందించాలని సూచించారు. పరిస్థితి పూర్తి స్థాయిలో అదుపులోకి వచ్చే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ వాంతులు, విరోచనాల లక్షణాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రాథమిక లక్షణాలు ఉన్న సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు వచ్చి వైద్య చికిత్సలు చేయించుకునేలా అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రజల అస్వస్థతకు కారణాలను తెలుసుకునేందుకు అన్ని ప్రాంతల్లో పూర్తి స్థాయిలో మంచినీటి శాంపిళ్ళు సేకరించి ల్యాబ్‌లకు పంపించాలన్నారు. కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో అస్వస్థతకు గురైన ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా నిరంతరం వైద్యారోగ్యశాఖ అధికారులతో పర్యవేక్షణ చేయటం జరుగుతుందన్నారు. డీఎంఈ నర్సింహం, డీహెచ్‌పద్మావతి, ఆర్డీ శోభారాణి, డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ టీ టీకే రెడ్డి, ఎస్ఈ సుందరరామిరెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణ చంద్రరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంత్రుల కమిటీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

– ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమ్మె సమయంలో సమ్మె నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వ ముగ్గురు మంత్రుల కమిటీ యూనియన్ నాయకులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా సోమవారం గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. కోట మాల్యాద్రి మాట్లా డుతూ మంత్రుల కమిటీ యూనియన్ నాయకులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే జీఓలు విడుదల చేయా లని, విడుదల చేసిన జీఓలను అమలు జరపాలని డిమా ండ్ చేశారు. లేనిపక్షంలో వాయిదా వేసిన సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డీసీ-2 శ్రీనివాసరావుకుగా వినతి పత్రం అందజేశారు. నగరం లోని మున్సిపల్ కార్మికులందరూ నల్లబ్యాడ్జీలతో బుధ వారం విధులకు హాజరై తమ నిరసన తెలియజే యాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి కోటి వీరాంజనేయులు, గౌరవ సలహాదారు చినబోతుల వెంకట్రావు, బాలయ్య, రమణమ్మ, మంగమ్మ, సాంబయ్య, డేవిడ్, సువార్తమ్మ, మరియమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెడ్ లోడ్ యాక్ట్‌ను మన రాష్ట్రంలో అమలు చేయండి

– ఆంధ్రప్రదేశ్ ముఠా జట్టు, కళాసి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు : అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు కేరళ రాష్ట్రంలో అమలు చేస్తున్న హమాలీ హెడ్ లోడ్ యాక్ట్ మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఠా జట్టు, కళాసి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన ఆంజనేయులు డిమా ండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ముఠా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారికి వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. చల్లా చిన ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది అసంఘటిత రంగంలోని వివిధ విభాగాల్లో పనులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎగుమతులు, దిగుమతులు(లోడింగ్, అన్‌లోడింగ్) చేస్తూ ప్రజలకు అవసరమయ్యే అన్ని రకాల సరుకులను అందించే ఈ కార్మికులు ఎటువంటి సంక్షేమ చట్టాల అమలుకు నోచుకోలేదన్నారు. ఈ నేపథ్యంలో పనిచేసే ప్రదేశంలో ఎటువంటి ప్రమాదాలు జరిగిన నష్టపరిహారం యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉందని, ఈ కారణాలతో కార్మికవర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఇప్పటికైనా హెడ్ లోడ్ యాక్ట్ అమలు చేస్తున్న మిగిలిన రాష్ట్రాలతో పాటు మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ యాక్ట్ అమలుకు అధికారులను నియమించి కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు జి.సురేష్‌బాబు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి రావుల అంజిబాబు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పుప్పాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వి.రాఘవేంద్ర హాస్పిటల్ 18వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేటలో ఉన్న వి.రాఘవేంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 18వ వార్షికోత్సవ వేడుకలు ఆ హాస్పటల్ అధినేత, ప్రముఖ సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ వేమూరి నాగ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ శంకర్ హాస్పటల్ డాక్టర్స్...సిబ్బంది నడుమ భారీ కేక్ కట్ చేశారు. వార్షికోత్సవం సందర్భంగా వచ్చిన గుంటూరు పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు డాక్టర్ నాగ శంకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో అనారోగ్యంతో ఉన్న ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందించి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగ శంకర్ మాట్లాడుతూ గడిచిన 18 సంవత్సరాల కాలంలో మానవసేవే మాధవసేవ అనే నినాదంతో అనేకమంది పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెదడు, వెన్నుపూసకు సంబంధించి అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన వైద్య సేవలు అతి తక్కువ ఖర్చుతో చేసినట్లు తెలిపారు. గుంటూరు పట్టణం, రూరల్ ప్రాంతాలలోని పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు అనేక ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. బ్రెయిన్‌కు సంబంధించి డీఎస్ఎ పరీక్షలు, బ్రెయిన్‌లో ఎన్యూరిజానికి సంబంధించి ఆధునిక పద్ధతిలో వైద్య సేవలు మా హాస్పిటల్‌లో అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. అదేవిధంగా లీల కార్తికేయ హాస్పిటల్‌ను పూర్తిగా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలతోనూ..అలాగే లేటెస్ట్ ఓపెన్ ఎమ్మారై అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డాక్టర్ వేమూరి నాగ శంకర్ పేర్కొన్నారు.

యూనివర్సిటీలో మరణాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

విశాలాంధ్ర-గుంటూరు : కేఎల్ యూనివర్సిటీలో చోటు చేసుకుంటున్న విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం డిమాండ్ చేశారు. బీటెక్ చదువుకునే విద్యార్థి వంశీ సాయి కృష్ణ ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గుంటూరు బస్టాండ్ వద్ద కేఎల్ యూనివర్సిటీ బస్సులను ఆపి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కరీం మాట్లాడుతూ యూనివర్సిటీ నిర్లక్ష్యం, ఒత్తిడి కారణంగానే వంశీ సాయి కృష్ణ ప్రాణం పోయిందని ఆరోపించారు. యూనివర్సిటీలో విద్యార్థులు చనిపోతుంటే వాటిని బయటపడకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. యూనివర్సిటీలో ఇటువంటి మరణాలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నగర ఇన్‌చార్జ్ అధ్యక్షులు ఏసు రాజు, నాయకులు తిరుమలరావు, మదన్, ఏసు బాబు, షారుఖ్, జానీ, కమల్, సంగడిగుంట, సలాం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ 35వ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా సోమవారం వడ్లమూడిలో ఉన్న విజ్ఞాన్ ఫార్మసీ కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత కింద రూపొందించిన వివిధ రకాల వీడియోలు ప్రదర్శించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం తెనాలి మోటార్ వాహన తనిఖీ అధికారి టి.రాఘవరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా రోజూ 3 ప్రమదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రమాదాల్లో 3 నుంచి 4 మంది గాయపడగా.. ఒకరు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో వాహనాలు నడుపుతున్నప్పుడు ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. 18 ఏళ్ళ లోపు ఎవరూ వాహనాలు నడపకూడదని, మోటార్ వాహన చట్టం 1988 అనుసరించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ చెల్లుబాటు వారి వయస్సు నుంచి వస్తుందన్నారు. తప్పనిసరిగా వాహనాల డ్రైవింగ్ లైసెన్స్, భీమా, కాలుష్యం కలిగి ఉండాలని, విద్యార్థులందరికీ రోడ్డు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వివరించి వాటిని తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.శ్రీనుబాబు, కళాశాల డీన్ సతీష్, రోడ్ సేఫ్టీ ఎన్‌జీఓ వాసు, మోటార్ వాహన తనిఖీ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ తుషార్ డూడిని కలిసిన డీఎస్పీ పోతురాజు

విశాలాంధ్ర-గుంటూరు : సాధారణ డీఎస్పీల బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లా తూళ్లూరు సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పోతురాజు స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సోమవారం డీఎస్పీ పోతురాజు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడిను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సమ్మె నోటీసు అందజేసిన కార్మిక సంఘాల నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ నెల 16వ తేదీన మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని చెప్పారు. అదేవిధంగా పట్టణంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో సమ్మె నోటీసు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ఎస్ చెంగాయ్య, పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ, పట్టణ సీఐటీయూ నాయకులు టి.శ్రీరాములు, ఏఐఎఫ్‌టీయూ నాయకులు కూరపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

'అప్సా' రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వంగా శ్రీనివాసరావు, కోశాధికారిగా చెరుకూరి శ్రీహరి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్ర కార్యవర్గ సమావేశం తిరుపతిలోని ఓ హోటల్‌లో జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గుంటూరుకు చెందిన వంగా శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారిగా చెరుకూరి శ్రీహరిలను ఎన్ను కోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన శ్రీనివాసరావు, శ్రీహరిలను అసోసియేషన్ బాధ్యులు శాలువ, బొకేలతో ఘనంగా సత్కరించారు. చెరుకూరి శ్రీహరి, వంగా శ్రీనివాసరావులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతంతో పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు నుంచి కో చైర్మన్ మేకల రవీంద్ర బాబు, జోనల్ అధ్యక్షులు బత్తిని వెంకట్రావు, రాష్ట్ర ఈసీ మెంబర్ వి.వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు మురళి, కోశాధికారి రాజేష్ నాయుడు, పశ్చిమ డివిజన్ అధ్యక్షులు రాజేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-తాడికొండ : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించవలసిన ఆవశ్యకత మనందరిపై ఉందని ప్రత్తిపాడు శాసనసభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకతోటి సుచరిత అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అంబేద్కర్ ఆశయమని కొనియాడారు. రిజర్వేషన్ల సౌకర్యం వల్ల అనేక మంది మహిళలు సైతం ప్రజాప్రతినిధులుగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బందర్ పోర్టు ఎండీ మేకతోటి దయాసాగర్, గేరా రవిబాబు, కేకే రాజా, సిద్ధాజీ రావు, మైల మత్తయ్య, జడ్పీటీసీ గుడిమెట్ల జ్యోతి, సర్పంచ్ తోకల సరోజిని, తాళ్ల శివ నాగరాజు, కర్రీ ఆనంద్, డి.డేవిడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభివృద్ధి సీఎం జగన్ లక్ష్యం

విశాలాంధ్ర-మంగళగిరి : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనా ర్టీల అభివృద్ధి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయిరెడ్డి అన్నారు. పాత బస్టాండ్ సెంటర్‌లో ఐదున్నర కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అండ్ ప్రగడ కోటయ్య చేనేత సముదాయాల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మలా కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కులగనన సర్వే పూర్తయిన తర్వాత సామాజికంగా వెనుకబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రాధాన్యత చట్టసభల్లో పెరుగుతుందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో చేనేత పరిశ్రమ అభివృద్ధి కోసం ఈ భవనాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. సామాజిక న్యాయం జరగాలంటే మరల రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, జూపూడి ప్రభాకర్, లేళ్ల అప్పిరెడ్డి, వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు పాల్గొన్నారు.

CRANE INFRASTRUCTURE LIMITED

CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in

D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 3RD QUARTER AND 9 MONTHS ENDED ON 31-12-2023 (Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended
		31-12-2023 (Unaudited)	30-09-2023 (Unaudited)	31-12-2022 (Unaudited)	31-12-2023 (Unaudited)	31-12-2022 (Unaudited)	31-03-2023 (Audited)
1	Total Income from Operations	26.35	26.19	26.54	304.31	79.58	106.58
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	16.37	17.56	16.18	146.08	43.41	52.46
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	16.37	17.56	16.18	146.08	43.41	52.46
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	13.12	14.25	13.22	111.24	35.79	39.20
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	13.12	14.25	13.22	111.24	35.79	39.20
6	Equity Share Capital	724.20	724.20	724.20	724.20	724.20	724.20
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	548.96	535.84	434.31	437.72	434.31	398.52
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	0.18 0.18	0.20 0.20	0.18 0.18	1.54 1.54	0.49 0.49	1.54 1.54

Note : 1) The results for the quarter ended on December 31, 2023 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 12-February-2024. The above results for the quarter and 9 months ended 31st December, 2023 have been reviewed by the statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2) The format for un-audited quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary.
4) The detailed above said financial results is also available on the website: https://craneinfrastructure.com

Place: GUNTUR
Date : 12-02-2024

By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో మార్చి 18 వ తేది నుండి 30 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు మరియు ఒకేషనల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, డిఆర్‌ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ స్వాతి, ఆర్డీఓ శ్రీఖర్‌లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 420 ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ నుండి 31,291 మంది విద్యార్థులు 147 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 147 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 147 మంది డెపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 1642 మంది ఇన్విజిలేటర్స్‌ని నియమించినట్లు తెలిపారు. అలాగే స్టాల్ గర్ల్స్ హై స్కూల్‌లో స్ట్రాంగ్ రూమును, 25 స్టోరేజ్ పాయింట్లను, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష జరిగే రోజు పరీక్షా సమయానికి అర్ధ గంట ముందు సంబంధిత మెటీరియల్‌ను స్టోరేజ్ పాయింట్స్ నుండి తీసుకొని పరీక్ష నిర్వహణ కేంద్రానికి సురక్షితంగా చేరుకోవలసి ఉంటుందని పరీక్ష నిర్వహణ అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంతరం లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి పరీక్షలు సజావుగా నిర్వహించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్ కె.వెంకట రెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.శివనాగేశ్వర రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

గల్లా జయదేవ్ ఉత్తమ పార్లమెంటేరియన్‌గా చెరగని ముద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తెలుగు ప్రజల గుండెల్లో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా చెరగని ముద్రవేశారని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ అన్నారు. 17వ లోక్‌సభ పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా గల్లా జయదేవ్‌ని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల తరుపున జ్ఞాపికను అందజేసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి కృష్ణ మాట్లాడుతూ జయదేవ్ 2014-2024 వరకు పదేళ్ల పాటు ఏపీ ప్రజా గళాన్ని తన తనగళంగా దేశ రాజధానిలో పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా, విభజన హామీలు, ఏపీ హక్కుల సాధనకై వీరోచిత పోరాటం చేసారన్నారు. స్వతంత్ర సమరవీరుల కుటుంబం నుంచి వచ్చిన జయదేవ్ అమరావతి రాజ ధాని పరిరక్షణ మహోద్యమంలో రైతుల పక్షాన రాజధాని కోసం విరోచిత పోరాటంలో పోలీసుల లాఠీలను సైతం లెక్క చేయకుండా అసెంబ్లీ ముట్టడిని వ్యూహాత్మకంగా జయప్రదం చేసి ముందుకు కదిలిన తీరు యువతకు స్ఫూర్తి దాయకమన్నారు.

బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలోని శ్రీనగర్, శారదాకాలనీ, సంగడిగుంట ప్రాంతాల నుంచి వాంతులు విరోచనాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు అన్నారు. సోమవారం మంత్రి విడదల రజని, వైద్య ఆరోగ్య ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబుతో కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం పరామర్శించారు. మంత్రి విడదల రజని, ఎంటి కృష్ణ బాబులు స్వయంగా వార్డుల్లోని బాధితులను ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందంటూ బాధితులను వారు అడిగి తెలుసుకున్నారు. కృష్ణబాబు సూపరింటెండెంట్ ఛాంబర్‌లో డిఎంఈ డాక్టర్ నరసింహం, ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌లతో కృష్ణ బాబు డయేరియా కేసుల గురించి సమీక్ష చేశారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

తాగునీటిని కాచి చల్లార్చి వినియోగించుకోవాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర ప్రజలు మీ ప్రాంతానికి నగర పాలక సంస్థ సరఫరాచేయు సమయంలో వచ్చే తాగునీటిని కాచి చల్లార్చి వినియోగించుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. కమిషనర్ సోమవారం క్షేత్ర స్థాయి పర్యటనలో పొన్నూరు రోడ్డులోని భారహిమం పంజా, పకీర్ గూడెం ప్రాంతాల్లో సంబధిత వార్డ్ కార్పోరేటర్లు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి త్రాగునీటిలో క్లోరిన్ తగు పాళ్ళలో వున్నది లేనిదీ నేరుగా పరిశీలించారు. అదే ప్రాంతంలో విరోచనాలతో అనారోగ్యం గురై జిజిహెచ్ నందు చేరిన, జిజిహెచ్ నుండి డిశ్చార్జ్ అయిన భాదిత కుటుంబాలను నేరుగా సందర్శించి ఆరోగ్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు.

శారదాకాలనీలో పర్యటించిన నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి నియోజకవర్గంలోని 50వ డివిజన్ శారదాకాలనీ నందు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆదేశాల మేరకు తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా సందర్శించారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లీకైన డ్రైనేజీ, కాలువలలో పేరుకుపోయిన పుడికను కార్పోరేషన్ సిబ్బందితో తీయించారు. వార్డు ప్రెసిడెంట్ చిదార్ల రాజేష్, 53వ డివిజన్ కార్పోరేటర్ దుపాటి వంశీ, పాల్గొన్నారు.

VIRAT CRANE INDUSTRIES LTD.,

CIN No : L74999AP1992PLC014392 Website: www.cranegroup.in

D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE 3RD QUARTER AND 9 MONTHS ENDED ON 31-12-2023 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended			Nine Months Ended		Year Ended
		31-12-2023 (Unaudited)	30-09-2023 (Unaudited)	31-12-2022 (Unaudited)	31-12-2023 (Unaudited)	31-12-2022 (Unaudited)	31-03-2023 (Audited)
1	Total Income from Operations	3643.96	2942.60	3295.89	9849.69	9146.34	12338.06
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	296.01	195.40	212.55	729.05	690.19	851.65
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	296.01	195.40	212.55	729.05	690.19	851.65
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	221.51	146.22	(877.09)	545.56	(519.67)	(407.74)
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	221.51	146.22	(877.09)	545.56	(519.67)	(407.74)
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	3799.65	3578.14	3236.09	3799.65	3236.09	3342.34
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	1.08 1.08	0.72 0.72	(4.29) (4.29)	2.67 2.67	(2.54) (2.54)	(2.00) (2.00)

Note : 1) The standalone unaudited results for the quarter and nine months ended on December 31, 2023 were reviewed and recommended by the audit committee in its meeting held on Feb 12, 2024 and were approved by the Board of Directors in its meeting held on Feb 12, 2024. The above standalone unaudited results for the quarter and nine months ended December 31, 2023 have been reviewed by the statutory auditors of the Company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015 (as amended).
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act, 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) Estimation uncertainity relating to the global health pandamic on COVID-19: There is no significant impact of COVID-19 pandamic during the quarter ended December 31, 2023
4) The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
5) The Indian Parliament had approved the Code on Social Security, 2020 ('Code') in September, 2020 relating to employee benefits i.e., benefits during employment as well as post-employment. The same had also received Presidential Assent. The Ministry of Labour and Employment had released draft rules for the Code on November 13 2020, and had invited suggestions from stakeholders, which are under active consideration by the Ministry. The Company will assess the impact once the subject rules are notified and will give appropriate impact in its financial statements in the period in which, the Code becomes effective and the related rules to determine financial impact are published.
6) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary, in line with the current period presentation.
7) The detailed above said financial results is also available on the website: https://viratcraneindustries.com

Place : GUNTUR
Date : 12-02-2024

on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

16న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పిడుగురాళ్ల పట్టణంలోని కన్నెగంటి హనుమంతు భవనంలో కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు జె.కృష్ణనాయక్, సీఐటీయూ మండల కార్యదర్శి తెలగపల్లి శ్రీనివాసరావు, ఏఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు నీలాద్రి రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాసే విధంగా బ్రిటిష్ కాలం నుంచి పోరాట సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, అదేవిధంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి, ప్రజలపై భారాల మోపుతుందని, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్‌లకు కట్టబెట్టే విధానాలను అలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యవసాయం దెబ్బతిన్నదని, వ్యవసాయ కూలీలకు పనులు తగ్గిపోయాయని ఈ నేపథ్యంలో ఆయా డిమాండ్ల సాధన కోసం 16న జరిగే దేశవ్యాపిత గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిం చగ, భారత బచావో నాయకులు ఎస్‌కే సర్దార్, సీఐటీయూ నాయకులు వెంకట కృష్ణ, షేక్ బాబు, రామకృష్ణ, శ్యాంకోటి, సుందర్‌రావు, తమ్మిశెట్టి పద్మ, ఇంజనీరింగ్ కార్మికులు ప్రతాప్ కుమార్, వెలుగొండయ్య పాల్గొన్నారు.

నరసరావుపేట ఎంపీ టికెట్ బీసీ అభ్యర్థికి కేటాయించటం చారిత్రాత్మకం

-మంత్రిఅంబటి విశాలాంధ్ర-నరసరావుపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్‌కు కేటాయించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్రికమైన నిర్ణయమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో సోమ వారం మంత్రి అంబటి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పల్నాడు జిల్లాలో ఎంతోమంది ఉద్దండ రాజకీయ నాయకులు ఉన్నా ఇప్పటివరకు ఇలాంటి సాహసోపేత నిర్ణయాన్ని ఎవరూ తీసుకోలేదన్నారు. ఈనెల 14వ తేదీన తొలిసారి నరసరావుపేటకు వస్తున్న తమ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు భారీ ఘన స్వాగతం తెలపాలని పార్టీ శ్రేణులకు మంత్రి అంబటి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, చిలకలూరిపేట వైసీపీ ఇన్‌ఛార్జ్ మల్లెల రాజేష్ నాయుడు పాల్గొన్నారు.

ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-మాచర్ల : ముదిరాజుల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి అన్నారు. మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ముదిరాజులు అభివృద్ధి చెందేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలోనే ఇచ్చిన మాట ప్రకారం స్థలాన్ని కేటాయించి, ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్, వినాయకుని దేవాలయం నిర్మించుకునేందుకు రూ.40 లక్షలు నిధులు మంజూరుకు కృషి చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో ముదిరాజ్ సంఘస్తులంతా ఐక్యంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేయాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజలనుండి వచ్చే ఫిర్యాదులను పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ రవి శంకర్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, ఉద్యోగ మోసాలు మొదలగు సమస్యలకు సంబంధించి ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి, బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రములో సోమవారం సర్పంచ్ గంగారపు లక్ష్మీ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సివిజన్ కంటి వైద్యశాల వైద్యులు శ్రీనివాసరావు, రాజు, యరలి కృష్ణా పాల్గొని వచ్చిన 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ పవిత్ర, ఆశాలు లక్ష్మీ కోటమ్మ, ఆశీర్వాదం ఉన్నారు.

10వేలు ఇచ్చి లక్ష దోచుకున్న జగన్ రెడ్డి

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో సాగుతున్న ప్రజావ్యతిరేక వైసీపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ పట్టణంలోని 29వ వార్డు హనుమాన్ నగర్ నుండి పాలదుగు శ్రీను ఆధ్వర్యంలో 80 కుటుంబాలు అధికార వైసీపీ నుండి టీడీపీలో చేరారు. పాలచిన్ని, పాలడుగు రమణయ్య, కర్ణాటక దుర్గా ప్రసాద్, ఎస్.కే రహమాన్, పఠాన్ బాబూలాల్‌తో పాటు మిగిలిన కుటుంబాలు పల్నాడు జిల్లా జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో టీడీపీలో చేరగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిత్యం పేదల జీవనం కష్టతరంగా మారిందని ఉపాధి కల్పనకు ఈ ప్రభుత్వం రాయితీ రుణాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. వివిధ పన్నుల రూపంలో ప్రజలను దోపిడీ చేస్తుందని ఇటు వంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వ తీరును ఖండిస్తూ వైసీపీ నుండి టీడీపీలో చేరడం జరిగిందన్నారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లా డుతూ ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి పేద ప్రజలను మోసం చేశాడు అన్నారు. సంక్షేమ అంటూ ఒక చేత్తో పదివేలు ఇచ్చి మరో చేత్తో లక్ష దోచుకుంటున్నాడని విమర్శించారు. పేదల అభ్యున్నతికి నాడు చంద్రబాబు నాయుడు 30 రకాల పథకాలు ప్రవేశపెడితే జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆ పథకా లన్నీ తొలగించడమే కాక పేద విద్యార్థుల కోసమే చంద్రబాబు ప్రవేశపెట్టిన విదేశీ విద్యను పక్కనపెట్టి తీరని అన్యాయం చేశారని దుయ్య బట్టారు. ఏడాదికి 2.30 లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ఇస్తానని జగన్ రెడ్డి ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారని అన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు 6.50 లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, జాబు కావాలంటే బాబు రావాల్సిందే అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నాడని అన్నారు. 159 కోట్లు పట్టణ శాశ్వత తాగునీటి పథకం నిధులు తెస్తే పూర్తి చేయండి అసమర్థ ఎమ్మెల్యే అని విమర్శించారు. వాటర్ గడ్డి ద్వారా నియోజకవర్గంలో ఇంటింటికి త్రాగునీటి నాడు టీడీపీ ప్రభుత్వంలో 250 కోట్లు నిధులు తెస్తే పూర్తి చేయకుండా ఎమ్మెల్యే ప్రజలను మోసం చేశాడని ఉన్నారు. 1200 టిడ్కో ఇల్లు 90 శాతం నాడు మేము పూర్తి చేస్తే ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు 10 శాతం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వలేక పోయాడని విమర్శించారు. పాలడుగు శీను ఆధ్వర్యంలో 80 కుటుంబాలు జరిగింది పట్టణ పార్టీ అధ్యక్షులు అయుఖాన్, క్లస్టర్ ఇంచార్జ్ సౌదాగర్ జానీ బాషా, రాష్ట్ర కార్యదర్శి షమీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిశల ప్రాజెక్టుకు 1600 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-వినుకొండ: వరికపూడిశెల ప్రాజెక్టుకు తక్షణమే 1600 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు ప్రారంభించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఏపూరి గోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు వినుకొండలోని శివయ్య భవన్‌లో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వరికుపూడిశెల ప్రాజెక్టును 2023 నవంబర్ 15న వర్చువల్‌గా శంకుస్థాపన చేసి పల్నాడు ప్రజలను నమ్మించారని మూడు మాసాలు కావస్తున్నప్పటికిని ఇంతవరకు ఆ ప్రాజెక్టుకు సంబంధించి ఒక ఇటుక బిళ్ళ కూడా వేసి నిర్మాణం ప్రారంభించలేదని రెవెన్యూ అటవీశాఖ అధికారులను ఎంక్వైయిరీ చేస్తే భూమి కేటాయింపులు అటవీ క్లియరెన్స్‌లు జరిగినవని ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించటమేనని చెప్పారని కానీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు పట్ల చిత్తశుద్ధి లేనందున ఇంతవరకు నిధులు కేటాయింపు ప్రక్రియ పూర్తి కానందున పనులు మొదలు కాలేదు అని తెలిపారని దీనిని బట్టి చూస్తే ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఆ వంకతో ఈ ప్రాజెక్టును ఇప్పటిలో మొదలు పెట్టబోరని అర్థమవుతున్నదని అటువంట ప్పుడు పల్నాడు ప్రాంతం వెల్దుర్తి దుర్గి బొల్లాపల్లి తదితర మండలాల ప్రజలను నమ్మించడం జగన్మోహన్‌రెడ్డి ఆడిన నాటకం అని ఎన్నికలలో ఓట్లు పొందడం కోసం వీరు చేస్తున్న బూటకపు శంకుస్థాపనలని వారు విమర్శించారు లేకపోతే ఎన్నికల కోడ్ వచ్చేలోగా వెంటనే నిధులు కేటాయింపులు జరిపి పనులు ప్రారంభించాలని వారి డిమాండ్ చేశారు. రైతు సంఘం నాయకులు ఉలవల పూడి రాము, వరికపూడిశల జలసాధన సమితి నాయ కులు రామాంజి నాయక్, సీఐటీయూ నాయకులు హనుమంతారెడ్డి, పి.వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ వరికపూడిశల ప్రాజెక్టు పల్నాడు ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల అని ఆ కలను సాకారం చేయుటకు గత అనేక సంవత్సరాలుగా పోరాడు తున్నారని కావున ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభిం చాలని ప్రజలకు తప్పుడు మాటలు చెబుతూ బూటకపు శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను నమ్మించాలని చూస్తే చూస్తూ ఊరుకోరని వరికపుడిశల జలసాధన సమితి పేరుతో రేపు జరిగే ఎన్నికలలో మాచర్ల నుండి 100 నామినేషన్లు వేస్తామని వారుఆవేశం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.

జాతీయ రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ : ఈ నెల 16 తేదీన జరిగే జాతీయ రైతు సంఘాలు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త గ్రామీణ బందును పారిశ్రామిక సమ్మెను పల్నాడు జిల్లాలో రైతులు జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవల పూడి రాము పల్నాడు జిల్లా రైతులకు పిలుపు నిచ్చారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె, జాతీయస్థాయిలో రైతులు కార్మికులు ప్రజాసంఘాలు ఎందుకు చేయాల్సి వస్తుందో ఎవరికోసం చేస్తున్నారో ఈ బంధు యొక్క ఉపయోగాలు ఏమిటో మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈరోజు శివయ్య భవనంలో అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం ఏర్పాటు చేసి ఈ బందు యొక్క లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము ప్రజలకు వివరించడం జరిగింది. డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సి టు ప్లస్ 50% ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలి. రైతుల రుణాలు మాఫీ చేయాలి కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి. ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలి 200 రోజుల కు పని దినాలు పెంచాలి వేతనం 600 రూ. పెంచాలి రెండు పూటలా పని ఆన్లైన్ మాస్టరు రద్దు చేయాలి. ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపు దల చేయాలి. కడప ఉక్కులు నిర్మించాలి. విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలి స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలి అన్నారు. భూ హక్కు చట్టం 27 బై 23ను ఉపసంహరించాలి చుక్కల భూములు బంజర భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టు నిధులు నిర్వాసితులకు పూర్తి పునరావాసం నష్టపరిహారం ఇవ్వాలి బంజర భూములకు కూడా చట్ట ప్రకారం పూర్తి నష్టపరిహారం ఇవ్వాలి. పైన తెలిపిన డిమాండ్లు మన రైతుల కొరకు మన కార్మికుల కొరకు మన వ్యవసాయ కూలీల కొరకు. ఈనెల 16న జరిగే గ్రామీణ బంధు మనందరి కోసం జరుగుతుంది కనుక ప్రతి ఒక్కరూ పల్నాడు జిల్లాలో స్వచ్ఛందంగా ఈ బందులో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు శరణ గీతం పాడుదా మని తెలియపరుస్తూ నా వారు అఖిలపక్ష రైతు సంఘాలు నాయకులు ఉలవలపూడి రాము ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. గోపాలరావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరు వెంకటేశ్వర్లు తదితరులు రైతులు పాల్గొన్నారు.

జీవోను విడుదల చేయాలని మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-వినుకొండ :ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం వినుకొండ మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయ మైనటువంటి సమస్యల పరిష్కారానికి వారు చేస్తున్నటువంటి సమ్మెను విరమించండి. మీ న్యాయమైనటువంటి కోరికలను మేము నెరవేరుస్తా మని ముగ్గురు రాష్ట్రమంత్రులు కమిటీగా ఏర్పడి మున్సిపల్ కార్మికులకు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించిన కార్మికులకు మంత్రివర్గం హామీలను జీవో రూప ంలో విడుదల చేయలేదని జీవో తయారయ్యి ఉంటే ఆ జీవోను విడుదల చేయాలని మున్సిపల్ కార్మికులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేయడం జరిగిందని ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ఆపివేసినటువంటి సమ్మెను మళ్లీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుం దని భూదాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు". ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంపెంగల అబ్రహం రాజు, యూనియన్ నాయకులు పచ్చిగొర్ల ఏసు, రాచపూడి ఏసు, కంచర్ల కోటేశ్వరరావు, మంద ఇశ్రాయేలు, వెలుగొండ యహెూషువ, మార్తమ్మ, నాగరాణి , రహెలమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గ్రామీణ భారత బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కారంపూడి : అఖిలపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపు మేరకు సోమవారం పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ అఖిలపక్ష సమావేశంలో సీపీఐ, సీపీఎం ఎంఎల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం గద్దెనెక్కిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నో వాగ్దానాలు చేసి వాటిని అమలు పరచకపోగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టి ఆదాని, అంబానీలను పెద్దలను చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని యువకులను దగా చేశారన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని నిర్మాణంలో తన వంతు సహాయపడతానని మన అమరావతి రాజధానికి మొండి చేయి చూపారన్నారు. అలాగే విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసి అమ్మకానికి పెట్టడం జరిగిందన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసు అమలు చేయాలని, రైతుల రుణమాఫీ చేయాలని కేరళ తరహాలో రుణ ఉపసంహరణ చట్టం తేవాలని కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, 16న జరిగే భారత్ బంద్‌లో అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డలు నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలు తిప్పికొట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా వెంటనే అమలు చేయాలని తదితర డిమాండ్లతో 16న జరిగే భారత్ బంద్‌లో అందరూ పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా, రైతు కూలీ సంఘం జిల్లా నాయకురాలు జక్కంపూడి పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేటి కొండలు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు మోసం చేసేందుకే డీఎస్సీ నోటిఫికేషన్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నాలుగునేరల్లుగా డీఎస్సీ ఇవ్వని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, ఇప్పుడు ఎన్నికల ముందు డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం కేవలం నిరుద్యోగులను మోసం చేసేందుకే అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆరోపించారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి ఎన్నికలల్లో "ఏటా జాబు క్యాలెండర్ హామి మరచి" లక్షలాది మంది యువతను మోసం చేశాడని ఆరోపించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు.

అక్రమ వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం ఆత్మకూరు జడ్పీ హైస్కూలులో కరెంటు బిల్లు ముసుగులో అక్రమ వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీఎన్‌ఎస్‌ఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జడ్పీ హైస్కూలు ఎదుట మంగళగిరి మండల టీఎన్‌ఎస్‌ఫ్ అధ్యక్షులు కాంద్రు రాజేష్ బాబు ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గ టీఎన్‌ఎస్‌ఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. నియోజకవర్గ టీఎన్‌ఎస్‌ఫ్ అధ్యక్షులు రాయపూడి కిరణ్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న సుమారు 500 మంది విద్యార్థుల నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.200 బలవంతంగా వసూలు చేశారన్నారు. డబ్బులు ఇవ్వని విద్యార్థులను ఎండలో నిలబెట్టి ఇబ్బందులకు గురిచేశారన్నారు. కరెంటు బిల్లును అడుపెట్టుకుని కొన్ని రోజులుగా ఈ దందా నిర్వహించినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయులను నిలదీయగా మొదట అటువంటివి ఏమీ జరగలేదని చెప్పగా ఆధారాలు చూపించిన తర్వాత స్కూల్ మెయింటెనెన్స్ కోసం డబ్బులు వసూలు చేసినట్లు సమాధానం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థుల దగ్గర డబ్బులు లేకపోతే వారి తల్లిదండ్రుల నుంచి గూగుల్ పే, ఫోన్ పే చేయించుకున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు విచారించి అక్రమ వసూళ్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంభంపాటి సాయి చంద్, గుండికోటి యాదవ్, మన్యం రవి, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ : ఈనెల 16వ తారీఖున గ్రామీణ బందు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయండి. ఈనెల 16వ తారీఖున గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని వినుకొండ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పారిశ్రామిక సమ్మె కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్నటు వంటి 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌గా కుదించి కార్మికులు ప్రశ్నించే హక్కు లేకుండా సమ్మెలు చేసే హక్కు ధర్నాలు చేసే హక్కు లేకుండా యూని యన్లను ఇబ్బందులు పెట్టే పద్ధతులను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తుందని కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం. రూ.26,000 అమలు చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, కడప ఉక్కు నిర్మించాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని, జరుగుతున్న గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె జయ ప్రదం చేయాలని బూదాల శ్రీనివాసరావు కార్మికులు పిలుపునివ్వడం జరిగింది. కార్యక్ర మంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సంపెంగల అబ్రహంరాజు, పచ్చి గొర్లఏసు, రాచపూడి ఏసు పాదం, కంచర్ల కోటేశ్వరరావు, వెలుగొండ యెహెూషువ, తదితరుల కార్మికులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా గుడిసె దేవరాజు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా అచ్చంపేట మండల పరిధిలోని చామర్రు ఎంపీపీ మెయిన్ పాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంగా పనిచేస్తున్న గుడిసె దేవరాజును ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎస్టీయూ పల్నాడు జిల్లా 77వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు దార్ల పెద్దబాబు, అచ్చంపేట మండల ఎస్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గంగయ్య, వేణుగోపాలరావు, అచ్చంపేట ఎస్టీయూ నాయకులు సాంబశివరావు, సుశీల, ప్రసన్న, బేబీ రాణి, అమరావతి మండలం నాయకులు వెంకటేశ్వరరావు ఐజాక్, మరియదాసు, మోహన్ నాయుడు, మారుతి రవిశంకర్, అనిల్ కుమార్ తదితర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.

గ్రామ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు గ్రామ అభివృద్ధే లక్ష్యమని సర్పంచ్ గొంది నాసరయ్య అన్నారు. గ్రామ ఎంట్రన్స్ కొత్త బస్టాండు వద్ద ఎగువ నుంచి దిగువకు మురుగు నీరు పారి కొంతమేరకు అక్కడ నిల్వ ఉండడంతో సర్పంచ్ నాసరయ్య వెంటనే దానిపై దృష్టి సారించి, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఆ నీటి వలన అనారోగ్యాలు బారిన పడకుండా ఉండాలని, సుమారు రూ.4 లక్షల వ్యయంతో ప్రొక్లైన్ ద్వారా లోతుగా గుంతను తీయించి, అక్కడ సిమెంట్ దోనెలను వేయించి, మట్టి పూడ్చటం వంటి పనులు పూర్తి చేసామన్నారు. తనకు అన్ని విధాలుగా సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ విప్, వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, జిల్లా సలహా మండలి చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, ఆయన సోదరుడు వైసీపీ యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డికి, నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి



విశాలాంధ్ర-శావల్యాపురం : ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై చల్లా సురేష్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కనమర్లపూడి సమీపాన గల సంసిద్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులందరూ ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, నడిపిన ఎడల తల్లితండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద జాగ్రత్తలు పాటించాలన్నారు. అధిక వేగంతోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, నిదానమే ప్రధానమని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జమీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



విశాలాంధ్ర-గుంటూరు : బాలలను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తుందని గుంటూరు, తెనాలి ఉప విద్యాశాఖ అధికారులు పి.వెంకటేశ్వర రావు, ఎం. నిర్మలలు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో గల ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్‌లో బాపట్ల, గుంటూరు జిల్లాల ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను వారు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థి దశలోనే వారి సృజనాత్మకతకు పదునుపెట్టేలా విజ్ఞానంపై అవగాహన కల్పిస్తూ కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సాహమందిస్తున్నారన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు బహుకరిం చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఢిల్లీ ప్రతినిధి కృష్ణ జస్విన్, డీసీఈబీ సెక్రటరీ లలిత్ ప్రసాద్, ఉర్దూ డీఐ ఖాసిం, గుంటూరు బాపట్ల జిల్లా సైన్స్ అధికారులు అడుసుమల్లి రవికుమార్, మహమ్మద్ సాదిక్, సైన్స్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి తాలూకా ఎసైగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి తాలూక ఎసైగా పి.కోటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎసై మాట్లాడుతూ అమరావతి నుండి బదిలీపై ఇక్కడకు వచ్చానని, 2013లో యస్.ఐ.ట్రైనింగ్ తెనాలిలోనే శిక్షణ పొందానని అన్నారు. తన పరిధిలో ఎలాంటి అవినీతికి తావులేకుండా శాంతిభద్రతలను పరిరక్షణ కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనవంతుగా తమ పోలీసు సిబ్బందితో శాంతిభద్రతలతో పనిచేస్తామని చెప్పారు.

బీసీలకు వెన్నుదన్నుగా ఎన్టీఆర్, చంద్రన్న

విశాలాంధ్ర-అచ్చంపేట : పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, ఇన్‌చార్జ్ డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. కోనూరు బీసీ కాలనీలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తూ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. బీసీలకు వెన్నుదన్నుగా ఆనాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు నిలబడ్డారని అని అన్నారు. ఒక్క అవకాశమని పదవిలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బీసీ సోదరులకు తీరని అన్యాయం చేశారని ఆయన ధ్వజమెత్తారు. బీసీ కాలనీ పర్యటనలో భాగంగా అనారోగ్యంతో ఉన్న గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుంట వెంకటేశ్వర్లును, రోడ్డు ప్రమాదానికి గురైన వెలగాల ధర్మారావును పరామర్శించారు. కార్యక్రమంలో నందిగం ఆశీర్వాదం, ఆవుల గురునాథం, తాళ్లూరు లక్ష్మీనారాయణ, గొల్లమూడి చందు, గొల్లమూడి అచ్యుత రామారావు, బత్తుల శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవి, చందు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూ అక్రమణపై చర్చకు సిద్ధం

విశాలాంధ్ర-నరసరావుపేట: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసరావుపేట పట్టణ పరిధిలోని ఉప్పలపాడు గ్రామం వద్ద వేసిన సాయి బాలాజీ సిటీ వెంచర్‌లో 46 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, విక్రయి ంచారని దీనిపై తాము చర్చకు సిద్ధమని టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ అర వింద్ బాబు సవాల్ విసిరారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ అరవింద్ బాబు మాట్లాడుతూ ఈనాం భూములు, పోరంబోకు భూములు, దేవాలయ భూములను ఎమ్మెల్యే ఆక్రమించారని అన్నారు. ఎమ్మెల్యే అమ్మకాలు నిర్వహి ంచిన వెంచర్‌లో ఎన్ఎస్పీ కాలువలు కూడా ఉన్నాయన్నారు. తాము గత రెండు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామ న్నారు. తమను ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎమ్మెల్యే అక్రమాలను, అవి నీతిని బయట పెడతానని హెచ్చరించారు. మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమిరాంరెడ్డి పాల్గొన్నారు.

ఒక లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర - గుంటూరు: భారతదేశంలోని ప్రముఖ ఎన్బీఎఫ్సీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్, తమ 6వ పశు వికాస్ దేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాల్లోని 460 పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించిన ఈ శిబిరాల్లో, ఒక లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడి పరిశ్రమలో మహిళలు నేపథ్యంతో వేడుక చేసుకున్నారు. ఈఎస్జీ ఫ్రేమ్‌వర్క్‌లోని సామాజిక కోణాన్ని ప్రతిబింబిస్తూ, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను, సామాజిక ఉద్ధరణలో జోడించటాన్ని నొక్కి చెబుతుంది.

అస్వస్థత లక్షణాలను ఉన్నవారిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే టీమ్‌లు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో వాంతులు, విరోచనాలు అస్వస్థత లక్షణాలు వున్నవారిని గుర్తించి తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఇంటింటి సర్వే టీములు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమి షనర్ జె.నివాస్ తెలిపారు. సోమవారం రాత్రి కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాల్‌లో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి, కమిషనర్ కీర్తి చేకూరితో కలసి వైద్య ఆరోగ్యశాఖ, ఇంటి ంటి సర్వే కోసం ఏర్పాటు చేసిన బృందాల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వేకి సంబంధించి బృందాలు సేకరించిన పూర్తి వివరాలను నిర్దేశిత ఫార్మాట్‌లో పర్యవేక్షణ అధికారులకు అందించాలన్నారు.

పద్మ తల్లిని పరామర్శించిన వీవీఎల్ అహల్యా ఎండీ డాక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కలుషిత నీరు కారణంగా మృతి చెందిన శారదా కాలనీకి చెందిన గిరిజన యువతి పద్మ తల్లిని ప్రముఖ వీవీఎల్ అహల్యా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.రాజకుమారి సోమవారం పరామర్శించారు. డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఈ సంఘటన జరిగిన రెండు రోజుల ముందు పద్మ తండ్రి చనిపోవడం.. తల్లి సర్జరీ చేయించుకుని ఇబ్బందులు పడుతున్న సమయంలో కూతురు చనిపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. పద్మ కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం కింద రూ.25 లక్షలు అందజేయాలని కోరారు. గుంటూరు పట్టణంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కమిషనర్ కీర్తి చేకూరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు తగు ప్రణాళికా బద్ధమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలుషిత నీటి వలన వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేవిధంగా తాను కృషి చేస్తానని డాక్టర్ రాజకుమారి ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

గుంటూరు తూర్పును నేరేళ్ళ సురేష్‌కు కేటాయించాలి

విశాలాంధ్ర-గుంటూరు : సమాజ సేవకుడు, సౌమ్యుడు గత రెండు దశాబ్దాలుగా ఎంతోమంది అపన్నులకు ఎన్నో గుప్తదానాలు చేసిన గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్‌కు గుంటూరు తూర్పు నియోజకవర్గ సీటును కేటాయించాలని ఆర్యవైశ్య రాజకీయ జేఏసీ సభ్యులు అమరా శ్రీనివాస్, కోటా సురేష్ కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతోనూ, ఆధ్యాత్మికంగానూ సమాజంపై ఆర్యవైశ్యులు ఎంతో ప్రభావం చూపుతారన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలోనూ, ప్రత్యేకాంధ్ర నిర్మాణంలోనూ, దేశ, రాష్ట్ర రాజకీయాల్లోనూ ఆర్యవైశ్యుల పాత్ర చరిత్రలో లిఖించబడిందన్నారు. రాష్ట్రంలో సుమారు 45 లక్షలు ఉన్న ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడంలో అన్ని పార్టీలు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నాయో అర్థం కావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ఎంతో రాజకీయ ప్రాధాన్యం ఉండేదని, రాష్ట్రం విడిపోయాక మూడు నాలుగు సీట్లు మాత్రమే కేటాయించి ఆర్యవైశ్యులకు రాజకీయంగా పార్టీలు అన్యాయం చేస్తూనే ఉన్నాయని అన్నారు. సమావేశంలో అచ్యుత శ్రీనివాస్, వాసు దేవరావు, కొండలరావు, మురళి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలను గుర్తించి ఆర్థికంగా బలోపేతం చేసింది టీడీపీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ లను గుర్తించి కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి ఆర్థికంగా బలోపేతం చేసి రాజకీయ ప్రోత్సా హం కల్పించింది తెలుగు దేశం పార్టీనేనని తాడికొండ మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్ర మైన ఫిరంగిపురంలో ఆదివారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రావణ్‌కుమార్ వేములూరిపాడు గ్రామానికి చెందిన 15మందిని కటికల రాము, రత్నరాజు, ఆరిఫుల్లా వారి సారథ్యంలో శ్రావణ్‌కుమార్ ద్వారా పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. బీసీ నాయకులు గురు మూర్తి, వేములకొండ శ్రీనివాసరావు, దివ్య, జన సేనా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.